20, 21 తేదీల్లో ఓటరు నమోదుక్యాంపు

కొడంగల్, జనవరి 17: రానున్న పార్ల మెంటు ఎన్నికల నేపథ్యంలలో ఈ నెల 20, 21వ తేదీల్లో రెండు రోజులు ఓటరు నమోదు ప్రత్యేక క్యాంపును నిర్వహిస్తు న్నట్లు తహసీల్దార్ విజయ్‌కుమార్ తెలి పారు. బుధవారం తహసీల్దార్ కార్యాల యంలో అన్ని పార్టీల నాయకులతో ఓటు నమోదు ప్రక్రియపై సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లా డుతూ జనవరి 1వ తేదీ వరకు 18 సంవ త్సరాలు నిండిన యువతీయువకులు ఓటు హక్కును పొందేందుకు వీలు ఉందన్నారు. బూత్‌ల వారిగా అధికారులు అందుబా టులో ఉంటారని, వారికి కొత్త ఓటర్లు దర ఖాస్తును అందించాలని సూచించారు. ఓటర్ నమోదుకు పార్టీలు కూడా సహక రించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శివకుమార్‌తో పాటు నాయ కులు రమేశ్‌బాబు, మోహన్‌రావు, ఎస్ఎం గౌసన్, ఇందనూర్ బషీర్ పాల్గొన్నారు.

హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సుల పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 17: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని హోట ల్ మేనేజ్‌మెంట్ కోర్సులైన బీహెచ్ ఎంఅండ్‌సీటీ, బీసీటీఅండ్‌సీఏ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల మొదటి, మూడు, ఐదో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్ష లను ఈ నెల 24 నుంచి నిర్వహించను న్నట్లు పేర్కొన్నారు.

వాయిదా పడిన పరీక్షల తేదీల ఖరారు..

ఓయూ పరిధిలో గతంలో వాయిదా పడిన బీఫార్మసీ, బీసీఏ కోర్సుల పరీక్షా తేదీలను అధికారులు ఖరారు చేశారు. సంక్రాంతి పండుగ సెలవులు ప్రకటించిన నేపథ్యంలో ఈ నెల 17న నిర్వహించాల్సిన పరీక్షను వాయిదా వేశారు. ఆ పరీక్షలను తిరిగి నిర్వ హించే తేదీలను ఓయూ వెబ్‌సైట్ అందుబా టులో ఉంచినట్లు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రం, సమయంలో ఎటువంటి మార్పు ఉండబోదని స్పష్టం చేశారు.

బీపీఈడీ పరీక్షా ఫలితాల విడుదల..

ఓయూ పరిధిలోని బ్యాచిలర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (బీపీఈడీ) పరీక్షా ఫలితాలను విడుదల చేశారు. బీపీఈడీ రెండు, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్ లాగ్ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ఫలితాలను www.osmania.ac.inలో చూసుకోవా లని సూచించారు.

అధికారులు బాధ్యతగా పనిచేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

- ప్రతి సమస్యను పరిష్కరించాలి
- మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే బుయ్యని

పెద్దేముల్, జనవరి 17: అధికారులు బాధ్యతాయుతంగా పనిచేస్తూ సర్వసభ్య సమావేశంలో సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చిన ప్రతి సమస్యను శ్రద్ధతో పరిష్కరించి.. క్షేత్రస్థాయిలో గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పనిచేయాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అంతకు ముందు అధికారులు శాఖల వారీగా నివే దికలను చదివి వినిపించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అధికారులు ప్రజలకు జవా బుదారీ తనంగా పనిచేయాలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సూచించారు. పెద్ద సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. సర్పంచులు, ఎంపీటీసీలు సభ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించాలన్నారు. ఇసుక, మైనింగ్, ఇతర అక్రమ దందాలను ప్రోత్సహించేది లేదన్నారు. పార్టీలకతీతంగా మండల అభివృద్ధికి కృషి చేద్దామన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ నెల 29న మండలంలో జరిగే క్రీడలను విజయవంతం చేయాలన్నారు. రూ.100 కోట్లతో అనంతగిరి, కోట్‌పల్లి ప్రాజెక్టులను టూరిజం స్పాట్లుగా అభి వృద్ధి చేస్తామన్నారు. సమావేశానికి ఆర్‌అండ్‌బీ శాఖ ఏఈల గైర్హాజర్‌పై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ శాఖ అధికారులపై కలెక్టర్‌కు లెటర్ రాయాలని సూచించారు. అంతకుముందు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు వివిధ సమస్యలపై అధికారులను ప్రశ్నిస్తూ నిలదీ శారు. అనంతరం నూతన ఎమ్మెల్యేను, ఆయా గ్రామాల సర్పంచులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ అనురాధారమేశ్, వైస్ఎంపీపీ మధులత, జడ్పీటీసీ ధారాసింగ్, తట్టే పల్లి పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, కోట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మణెమ్మ, ఎంపీడీవో లక్ష్మప్ప, ఎమ్మార్వో కె.కిషన్, ఎంపీవో షేక్ సుష్మా, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ధన్‌సింగ్, ఎంపీటీసీ అంబరయ్య, ఆయా శాఖల అధికా రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

తాండూరు రూరల్, జనవరి 17: పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఆధార్ కేంద్రాన్ని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పోస్టాఆఫీస్‌లో ఒకే కేంద్రం ఉండడం వల్ల ఇబ్బందులు ఎదురయ్యాని, పాత మున్సి పల్ కార్యాలయంలో అదనంగా మూడు కేంద్రాలను ప్రారంభిం చామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎమ్మెల్సీ పరామర్శ



తాండూరు రూరల్, జనవరి 17: తాండూరు మండలం, జినుగుర్తి సర్పంచ్ పి.రత్నమ్మ, కుమారుడు రైతు బంధు సమితీ కన్వీనర్ రామలింగారెడ్డిలను ఎమ్మెల్సీ పి.మహేందర్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. సర్పంచ్ రత్నమ్మ భర్త ఏసురెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు కరణం పురుషోత్తంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రవీందర్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

క్రీడల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

యువకులకు క్రీడా సామగ్రిని అందజేస్తున్న ఎంపీపీ అనురాధారమేశ్

పెద్దేముల్, జనవరి 17: యువకులు క్రీడల్లో రాణిస్తూ గ్రామానికి, మండలానికి మంచి పేరు తీసుకురావాలని పెద్దేముల్ మండల ఎంపీపీ అనురాధారమేశ్ అన్నారు.బుధవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో రుక్మాపూర్ యువకులకు సర్పంచ్ శివలీలతో కలిసి క్రీడా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గ్రామాల్లో చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచిం చారు.కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మధులత, ఎంపీడీవో లక్ష్మప్ప, ఎం పీటీసీలు లొంకనీలు, విమలాబాయి, పంచాయతీ కార్యదర్శి పరమేశ్,నాయకులు మల్లే శం పాల్గొన్నారు.

గుడిసెల కూల్చివేతపై సీపీఎం నిరసన

పరిగిలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

బొంరాస్‌పేట, జనవరి 17 : జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ స్థలంలో పేదలు వేసుకున్న గుడిసెలను పోలీసులు తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఎం జిల్లా నాయకుడు బుస్స చంద్ర య్య తెలిపారు. బుధవారం దుద్యాల మండల కేంద్రంలో పోలీసుల చర్యకు సీపీఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ప్రభుత్వ స్థలంలో గుడిసెల వేసుకుని పేదలు అనేక సంవత్సరాల నుంచి జీవిస్తున్నారని, వాటికి పట్టాలు ఇవ్వాలని పేదలు పోరాడుతుంటే పోలీసులు ఈ నెల 16వ తేదీన గుడిసెలను తొలగించారని, అడ్డుకున్న సీపీఎం నాయ కులను అరెస్టు చేశారని చంద్రయ్య ఆరోపించారు. ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పోకుండా పేదలు వేసుకున్న గుడిసెల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని, సీపీఎం నాయకులను వెంటనే విడుదల చేయాలని చం ద్రయ్య డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు రాములు, వెంకటయ్య, మొగులయ్య, సాయిలు పాల్గొన్నారు.

నాయకులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

పరిగి టౌన్, జనవరి 17 : జగిత్యాల జిల్లాలో నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పరిగి అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఎం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు హబీబ్, సత్యయ్య, రఘురామ్, రాం చంద్రయ్య, రమేశ్, వెంకటయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు త్వరితగతిన చేపట్టాలి

సర్పంచ్ సౌమ్యావెంకట్‌రాంరెడ్డికి వినతిపత్రం సమర్పిస్తున్న దుకాణాల యజమానులు

కులకచర్ల, జనవరి 17: మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్డుతో ఇబ్బందులు పడుతున్నామని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కులకచర్ల పెద్ద గేటు దుకాణాల యజమానులు సర్పంచ్‌కు వినతిపత్రం సమర్పించారు. కులకచర్ల పెద్ద గేటు నుంచి చిన్న గేటు వరకు ఒక పక్కమాత్రమే సీసీ రోడ్డును వేసి మరో పక్కన వేయక పోవడంతో కంకరతో దుమ్ముతో ఇబ్బందులు పడుతున్నామని తెలి పారు. దీనికి సర్పంచ్ సౌమ్యావెంకట్‌రాంరెడ్డి స్పందిస్తూ సీసీ రోడ్డు పనులు పూర్తి చేయాలని గతంలోనే కాంట్రాక్టర్‌కు తెలియజేశామని, కాంట్రాక్టర్ పట్టించుకోని కారణంగా ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతానని తెలిపారు.

టీఎస్‌యూటీఎఫ్ నూతన కార్యవర్గం

పరిగి టౌన్, జనవరి 17 : టీఎస్‌యూటీఎఫ్ పరిగి మండల కమిటీని బుధవారం ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షుడు వెంకటరత్నం ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షుడిగా దశరథ్, ప్రధాన కార్య దర్శిగా గంగాధర్, ఉపాధ్యక్షుడిగా జైపాల్, మహిళా ఉపాధ్యక్షురాలిగా మంజుల, కోశాధికారిగా అబ్దుల్ రహీమ్ ఎన్నికైనారు.

విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

జయశంకర్‌సార్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న నాయకులు

పరిగి, జనవరి 17 : కుత్బు ల్లాపూర్ నియోజకవర్గంలోని ఆల్విన్‌కా లనీ లో ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై వెం టనే చర్యలు తీసుకోవాలని బుధ వారం పరిగిలో తెలం గాణ ఉద్యమ జేఏసీ, విశ్వ కర్మసంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సంద ర్భం గా జిల్లా జేఏసీ అధ్యక్షుడు ముకుంద నాగేశ్వర్ మాట్లాడుతూ విగ్రహాన్ని ధ్వంసం చేస్తుంటే ప్రేక్షక పాత్ర పోషించిన పోలీసులపై కూడా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బాలకృష్ణారెడ్డి, వెంకటచారి, గంగాధర్‌చారి పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

మర్పల్లి, జనవరి 17: మండల కేంద్రానికి చెందిన తలారి వెంకటేశం మంగళవారం రాత్రి అకస్మాత్తుగా మృతిచెందాడు. ఎస్‌కేఆర్ ట్రస్ట్ చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కొండల్‌రెడ్డి బాధితుడి అంత్యక్రియల కోసం ఐదు వేల రూపాయలు పంపగా పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఫసీయుద్దీన్ గ్రామస్తులతో కలిసి నగదు అందజేశారు. అలాగే జడ్పీటీసీ మధుకర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామేశ్వర్ చెరి ఐదు వేల రూపాయలు బాధితుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరా మర్శించి నగదును అందజేశారు.

బహిరంగ ప్రకటన

తేది:17-01-2024

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియచేయునది ఏమనగా నా యొక్క క్లయింటు అగు తిరుమల రెడ్డి జోజి రెడ్డి S/o ఆగస్టిన్ రెడ్డి, నివాసము ఇంటి నెం. 4-47, రెడ్డిపాలెం, తిమ్మాపూర్ గ్రామము, కొత్తూర్ మండలము, రంగారెడ్డి జిల్లా నివాసి గారి యొక్క ఆదేశాను సారము జారీ చేయునైనది. పై తెలిపిన నా క్లయింటు దస్తావేజు నెం.లు 1955/1996, 17790/2016, 4650/2017 సబ్ రిజిస్ట్రార్ షాద్‌నగర్ ద్వారా కొనుగోలు చేసిన భూమి షెడ్యూల్డు రంగారెడ్డి జిల్లా, కొందుర్గు మండలము, కొందుర్గు (West) గ్రామ శివారు - సర్వే నెం. 8/P, లో గల దాని విస్తీర్ణం: ఎ. 01-20 గుంటలు గల భూమి యొక్క దస్తావేజులు కోత్తూర్ నుండి కొందుర్గు తన యొక్క స్వంత పని మీద బయ్యులో వెళ్ళుతుండగ ఇట్టి దస్తావేజు పోయినవి. కావున ఇట్టి భూమి దస్తావేజు నెం.లు 1955/1996, 17790/2016, 4650/2017 ఒరిజినల్ దస్తావేజు పోయినందున ఎవరికైన ఇట్టి దస్తావేజు దొరికినచో ఈ క్రింది చిరునామాకు సంప్రదించగలరు.

కోరె శంకరయ్య, బి.ఎ., ఎల్.ఎల్.బి. అడ్వకేట్, ఇం.నెం. 7-107, పటేల్ రోడ్, షాద్‌నగర్. సెల్: 9959157592

ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

కాచిగూడ, జనవరి 17: నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజై నింగ్ ఆధ్వర్యంలో ఉపాధి అవ కాశాలు గల ఫ్యాషన్ డిజైనింగ్ బీజీ, డిప్లొమా, ఫ్యాషన్, టెక్నా లజీ కోర్సులకు యువతులు, మహిళల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు నిఫ్ట్ డైరెక్టర్ కె.రాముయాదవ్ తెలిపారు. బుధవారం నిఫ్ట్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూఈ కోర్సులు పూర్తి చేసిన నిరుద్యోగులు పేరుగాంచిన ప్రైవేటు బొటిక్స్ రంగంలో స్వ యం ఉపాధి అవకాశాలు మెం డుగా లభిస్తాయన్నారు. ఆసక్తిగల వారు 9030610011/ 55లో సంప్రదించవచ్చన్నారు.

చించల్‌పేట..ప్రగతి బాట

- మారిన గ్రామ రూపురేఖలు
- ప్రతి సౌకర్యం అందుబాటులో..
- ఎమ్మెల్యే కాలె యాదయ్య సహకారంతో పలు అభివృద్ధి పనులు

గ్రామంలో ఓ వీధిలోని సీసీ రోడ్డు

గ్రామంలోని మిషన్ భగీరథ ట్యాంక్

నవాబుపేట, జనవరి 17: మండల పరిధిలోని చించల్‌పేటలో చేపట్టిన అభివృద్ధి పనులతో గ్రామ రూపురేఖలు పూర్తిగా మారి పోయాయి. ప్రతి వార్డులో సీసీ రోడ్లు వేయించారు. అండర్ గ్రౌం డ్ డ్రైనేజీ నిర్మించారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నల్లాల ద్వారా తాగునీటిని అందిస్తున్నారు. దీంతో గ్రామస్తుల జీవన విధానంలో ఎన్నో మార్పులు వచ్చాయి. చించల్‌పేట.. చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్యది సొంత ఊరు. ఉమ్మడి ప్రభుత్వాల హ యాంలో ఏ సౌకర్యం లేని గ్రామంగా దమనీయ స్థితిలో ఉండేది. తెలంగాణ ఏర్పాటు తర్వాత ఎమ్మెల్యే యాదయ్య గ్రామాభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ తీసుకోవడంతో గ్రామంలో ఎటు చూసినా పట్టణంలోని పరిసరాలను తలపించేలా ఉన్నాయి.

తెలంగాణ ఏర్పాటు తర్వాత..

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన తర్వాత చించల్‌పేట గ్రామంలో ఉన్న 10 వార్డులో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తదితర సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించింది. కేసీఆర్ సీఎం కాకముందు గ్రామంలో మంచినీటి కోసం ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదు ర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ కార్యక్రమం ద్వారా గ్రామంలోని ఇంటింటికీ తాగునీటి సౌకర్యం కల్పించారు. దీంతో ఆడపడుచుల కష్టాలు దూరమయ్యాయి. గతంలో తాగు నీటి కోసం మహిళలు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. 2011 జనా భా లెక్కల ప్రకారం గ్రామంలో పురుషులు 1282, స్త్రీలు 1173 మొత్తం 2455 జనాభా ఉంది. అందుకు సరిపోను గ్రామంలో నాలుగు మిషన్ భగీరథ ట్యాంకులు నిర్మించారు. కొన్ని వార్డుల్లో పశువులు, ఇతరత్ర పనులకు వాడుకోవడానికి నీటి సంపులను అందుబాటులో ఉంచారు.

రైతుల కోసం..

గ్రామంలో ఎక్కువ శాతం రైతులు ఉండడంతో వారంతా ఒక చోట సమావేశమై తాము ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కా రంపై చర్చించుకోవడానికి రైతు వేదికను బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించింది. దీంతో రైతులకు సంబంధించి ఏ కార్యక్రమం జరి గిన కూడా రైతు వేదికలోనే నిర్వహిస్తుండడంతో ఎంతో సంతోష పడుతున్నారు. గ్రామానికి అతి సమీపంలోనే విద్యుత్ సరఫరాకు మంచి జంక్షన్ కూడా ఉంది. మండల కేంద్రానికి వెళ్లడానికి ఏదై నా పనిమీద ప్రజలు వెళ్లాల్సి వస్తే వర్షా కాలంలో మూసీ వాగుతో ఎన్నో ఇబ్బందులు వచ్చేవి. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే ఎమ్మెల్యే యాదయ్య సహకారంతో మూసీనదిపై బ్రిడ్జిని నిర్మించ డంతో ఆ సమస్య పూర్తిగా తీరిపోయింది.

వాహనాదారులు సైతం చాలా సులభంగా నవాబుపేట, చిట్టిగిద్ద, చిటిగడ్డ రైల్వే స్టేషన్ వస్తూ పోతున్నారు. ప్రస్తుతం గ్రామంలో నూతనంగా గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణపు పనులు వేగంగా జరుగుతున్నాయి.

రుణం తీర్చుకుంటున్నాను..

నేను చిన్నప్పటి నుంచి గ్రామ వాతా వరణంలోనే పుట్టి పెరిగాను. రాజ కీయ జీవితాన్ని ఇచ్చిన మం డలం నవాబుపేట. జన్మనిచ్చిన గ్రా మం రుణం తీర్చుకోవడానికి బీఆర్ఎస్ ప్రభుత్వ సహకారంతో గ్రామంలో మొత్తం సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులను చేయించా. నియోజకవ ర్గంలో ఐదు మండలాల్లో అభివృద్ధి పనులు చేయడంతో రెండోసారి ప్రజలు మళ్లీ ఆశీర్వదించి గెలిపించారు. జన్మని చ్చిన ఊరు రుణం తీర్చుకోవడానికి గ్రామంలోని పరిస్థితు లను పూర్తిగా మార్చివేయడంతో మూడోసారి కూడా ఎమ్మె ల్యేగా ప్రజలు గెలిపించారు.

– యాదయ్య, ఎమ్మెల్యే, చేవెళ్ల

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే..

తెలంగాణ రాష్ట్రం రాకముందు మండలంలోని గ్రామాల్లో రోడ్లు, అండర్ డ్రైనేజీ పరిస్థితి చాలా అధ్వా నంగా ఉండేది. బీఆర్ఎస్ ప్రభుత్వ సాకారంతో సీసీ రోడ్లు, గ్రామాల వాతావరణానికి ఒక కళ వచ్చింది. గ్రామ పరిశుభ్రతను కాపాడేందుకు తడి, పొడి చెత్త డబ్బాల పంపిణీ, దానిని డంపింగ్‌యార్డ్‌కు తీసుకు పోవడానికి ట్రాక్టర్ సౌకర్యం, పచ్చదనాన్ని పంచడానికి హరితహార కార్యక్ర మంలో భాగంగా మొక్కలు నాటడం కార్యక్రమాలు చేప ట్టాం. చించల్‌పేట గ్రామంలోనూ ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ తీసు కుని పట్టణ వాతావరణాన్ని కల్పించారు.

– భవాని, ఎంపీపీ, నవాబుపేట

బహిరంగ ప్రకటన

తేది:17-01-2024

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియచేయునది ఏమనగా నా యొక్క క్లయింటు అగు ఆధురి చిన్నపు రెడ్డి S/o జోజి రెడ్డి, నివాసము ఇంటి నెం.8-44/1, కొందుర్గు గ్రామము, కొందుర్గు మండలము రంగారెడ్డి జిల్లా నివాసి గారి యొక్క ఆదేశానుసారము జారీ చేయునైనది. పై తెలిపిన నా క్లయింటు దస్తావేజు నెం. 1954/1996 సబ్ రిజిస్ట్రార్ షాద్‌నగర్ ద్వారా కొనుగోలు చేసిన భూమి షెడ్యూల్డు రంగారెడ్డి జిల్లా, కొందుర్గు, మండలము, కొందుర్గు (West) గ్రామ శివారు - సర్వే నెం.8, లో గల దాని విస్తీర్ణం ఎ.01-20 గుంటల భూమి యొక్క దస్తావేజులు కొందుర్గులో జిరాక్సు సెంటర్ వద్ద జిరాక్సు తీసుకోనుటకు వెళ్లగా అక్కడ ఇట్టి దస్తావేజు పోయినది. కావున ఇట్టి భూమి దస్తావేజు నెం.లు 1954/1996 ఒరిజినల్ దస్తావేజు పోయినందున ఎవరికైన ఇట్టి దస్తావేజు దొరికినచో ఈ క్రింది చిరునామాకు సంప్రదించగలరు.

కోరె శంకరయ్య, బి.ఎ., ఎల్.ఎల్.బి. అడ్వకేట్, ఇం.నెం. 7-107, పటేల్ రోడ్, షాద్‌నగర్. సెల్: 9959157592

21న జాతీయ ప్రకృతి విజ్ఞాన చికిత్స సదస్సు

ఖైరతాబాద్, జనవరి 17: సిద్ధార్థ యోగా విద్యాలయం, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఈనెల 21న ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో జాతీయ ప్రకృతి విజ్ఞాన చికిత్స సదస్సును నిర్వహించనున్నట్లు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్షుడు డాక్టర్ గున్నా రాజేందర్ రెడ్డి తెలి పారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సదస్సుకు సంబంధించిన పోస్టర్లను గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాంధారి ప్రభాకర్, మహిళా కన్వీనర్ యానాల రాధికతో కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సాహితీ కన్వీనర్ గిరిధర్, పర్యావరణ విభాగం కన్వీనర్ టి.సురేందర్, ప్రచార కార్యదర్శి కె.సుభాష్ చంద్ర, గ్రామ నిర్మాతల విభాగం కన్వీనర్ గోవర్ధన్, కోఆ ర్డినేటర్ సాయితేజ, శివా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన కబడ్డీ పోటీలు..విజేత కొడంగల్

కొడంగల్, జనవరి 17: యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు బుధవారం ముగిశాయ. బుధవారం జరిగిన ఫైనల్ పోటీల్లో కొడంగల్ జట్టు ఎరన్‌పల్లి జట్టును ఓడించి విజేతగా నిలిచింది. విజేత జట్టుకు రూ.50 వేలు, ఎరన్‌పల్లి జట్టుకు రూ.30 వేలు, మూడవ స్థానంలో నిలిచిన కిష్టాపూర్ జట్టుకు రూ.20 వేలను యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు, నియోజకవర్గ అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస్ అందజేశారు. పట్టణం లోని సిటిజన్ క్లబ్ గ్రౌండ్‌లో మూడు రోజులుగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి పోటీలు అత్యంత ఆసక్తికరంగా కొనసాగాయి. మొత్తంగా 40 టీంలు పోటీల్లో తల పడ్డాయి. దీంతో పట్టణంలో క్రీడల పండుగ వాతావరణం నెలకొంది. గ్రామీణ ప్రాంతాల్లోని యువ కులకు క్రీడలపై ఆసక్తి, పట్టు ఉన్నప్పటికీ సరైన వేదిక లభించక పోటీల్లో రాణించే అవకాశం లేకుండా పోతుందని, ఇటువంటి పోటీలు నిర్వహించడం వల్ల క్రీడా కారులకు ఓ వేదిక కావడంతో పాటు క్రీడా సత్తాను చాటుకునే అవకాశం లభించిందని క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్య క్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులతో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బహుమతులను అందుకొంటున్న క్రీడాకారులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073. NT-319415-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్రయిముములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన

కులకచర్ల, జనవరి 17 : వికసిత్ భారత్‌లో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అందిస్తున్న కేంద్రప్రభుత్వ సంక్షేమపథకాలపై కులకచర్ల ఎస్‌బీఐ దగ్గర ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్‌రావు, సర్పంచ్ సౌమ్యా వెంకట్‌రాంరెడ్డి, ఏపీఎం శోభ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఘనాపురం వెంకటయ్యగౌడ్, మండల కోశాధి కారి వెంకటేశ్ మహిపాల్ ముదిరాజ్, బ్యాంకు మేనేజర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ మహిళ లకు ఉచితంగా ఉజ్వల గ్యాస్, ఉచిత రేషన్ బియ్యం, ముద్రలోన్స్, ప్రధాన మంత్రి జీవన్‌జ్యోతి 436/, ప్రధాన మంత్రి సురక్షయోజన 20 రూ.లు స్కీమ్ ప్రతి సంవత్సరం చెల్లించడం ద్వారా రెండు లక్షలు ఇన్సూరెన్స్ సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు. ప్రధాన మంత్